TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 11 | 31- 3 - 2024 ఆదివారం | పేజీలు : 6 | వెల.4/-

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మేము మేటి.. మాకెవరు సాటి అని మహిళలు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నా రాజకీయాల్లో వారికి తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. ఓటర్లలో అధిక సంఖ్య వారిదే.. అయినా పాలిటిక్స్‌లో వారికి ప్రోత్సాహం కరువైంది. టికెట్ల కేటాయింపులో వివక్షకు గురవుతున్నారు. వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదనే వాదనలు ఉన్నాయి.



ఆడాళ్లకు లేదు ఇంపార్టెన్స్

# అధ్యక్షా.. ఆమె ఏదీ!

రాజకీయాల్లో మహిళలకు ప్రోత్సాహం కరువు

- ఓట్లు ఎక్కువ .. సీట్ల కేటాయింపు తక్కువ
- ఎంపీ స్థానాల్లో మహిళలకు నో చాన్స్
- చెరో రెండు అసెంబ్లీ టికెట్లు ఇచ్చిన వైసీపీ, టీడీపీ
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మహిళా ఓట్లే అధికం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మహిళా ఓట్లే విజేతలను నిర్ణయించనున్నాయి. మూడు లోక్ సభల పరిధిలోనూ వారి సంఖ్య అధికంగా ఉంది. అయినా 21అసెంబ్లీ స్థానాలకు గాను టీడీపీ, వైసీపీ చెరో రెండు స్థానాల్ని మాత్రమే మహిళలకు కేటాయించాయి. తెలుగుదేశం పార్టీ తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల్ని మహిళలకిచ్చింది. వైసీపీ పిఠాపురం, గోపాలపురం నియోజక వర్గాలను మహిళలను బరిలో దింపుతోంది. ఇక మూడు లోక్ సభ స్థానాల నుంచి ఇటు వైసీపీ, అటు కూటమి కూడా ఏ ఒక్క మహిళకు అవకాశం కల్పించలేదు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా లోని మూడు లోక్‌సభ స్థానాల్లో ఇద్దరు మహిళలు లోక్‌సభ సభ్యులుగా ఉన్నారు. వీరిలో ఒకరిని పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థిగా వైసీపీ నిర్ణయించింది. మరొకరికి ఎక్కడా అవకాశం కల్పించలేదు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఉమ్మడి జిల్లాలో మహిళలకు దక్కిన ప్రాధాన్యం తక్కువే.

## మహిళలే నిర్ణేతలు

కాకినాడ లోక్‌సభ పరిధిలో 16,09,065మంది ఓట ర్లు న్నారు. వీరిలో మహిళలు 8,10,781మంది కాగా పురుషులు 7,88,106మంది ఉన్నారు. వీరు కాక ఇతరులు మరో 179మంది ఉన్నారు. అలాగే రాజమండ్రి లోక్‌సభ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 16,05,762మంది కాగా అందులో మహిళలు 8,20,515మంది, పురుషులు 7,85,142మంది, ఇతరులు 105 మంది ఉన్నారు. అలాగే అమలాపురం లోక్ సభ పరిధిలో మొత్తం ఓటర్లు 15,18,195మంది కాగా మహి ళలు 7,65,266మంది ఉండగా పురుషులు 7,52,909 మంది, ఇతరులు 20మంది ఉన్నారు. ఇలా మూడు లోక్‌సభ పరిధుల్లోనూ మహిళా ఓటర్ల సంఖ్యే అధికంగా ఉంది. దీన్ని గుర్తించిన అభ్యర్థులు కూడా మహిళ లపైనే దృష్టిపెట్టారు. కేవ లం ఓట్ల సంఖ్యలోనే కాదు..పోలింగ్‌లోనూ ఇక్కడ మహిళల శాతం అధికంగా ఉంటోంది. వీర్ని ప్రసన్నం చేసుకోగల అభ్య ర్థులే విజయం సాధించగలుగుతున్నారు.

## అతివలకు ఆకర్ష వల..

అందుకే మహిళల మద్దతు కోసం అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రచారంలోనూ ఈ సారి పురుషులకంటే మహిళలనే వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మహిళా సంఘాల ప్రతినిధులతో అభ్యర్థులు చర్చలు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో పాల్గొంటే గతంలో కంటే రెట్టింపు చెల్లించేందుకు సిద్దమవుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ పనుల్లేవు. దీంతో వ్యవసాయ కూలీలుగా పనులకు వెళ్లే మహిళలు గ్రామా ల్లో ఖాళీగా ఉన్నారు. వీరిని ప్రచారానికి వినియోగించుకో వాలని అభ్యర్థులు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం గ్రామాల్లో వార్డులు, బ్లాక్‌ల వారీగా మహిళల్ని కూడ గడుతున్నారు.

## పథకాలన్నీ వారి కోసమే..

ప్రధాన పోటీదారులైన వైసీపీతో పాటు కూటమి కూడా ఈ సారి మేనిఫెస్టోలో మహిళల్ని ఎక్కువగా ఆకర్షించే పథకాలకే పెద్దపీటేస్తున్నాయి. వారికి ఉచిత ప్రయాణం నుం చి పలురకాల సదుపాయాలు ఆశపెడుతున్నాయి. అలాగే ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలు అన్నీ పురుషులకంటే మహిళల పేరు మీదే జారీ చేస్తామని హామీలు గుప్పిస్తున్నాయి. ఆఖరకు ఇంట్లో ఖాళీగా ఉన్న మహిళలకు కూడా నెలవారి భృతిని చెల్లించేందుకు సిద్ధపడుతున్నాయి. ఇలా మహిళలను ఆర్థికంగా స్వయం సమృద్ధి చేస్తామని హామీలిస్తున్నాయి. ఈ విధంగా మహిళల ఓట్లను గుంపగుత్తగా పొంది విజయం సా ధించాలని భావిస్తున్నాయి.

# ఎగ్జిట్ పోల్స్ నిషేధం

## ఈసీ ఆంక్షలు

- ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు అమలు
- సర్వేలు, విశ్లేషణలు కూడా బ్యాన్
- ప్రచురించొద్దు.. ప్రసారం చేయొద్దు
- ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల కమిషన్

సార్వత్రిక ఎన్నికల వేళ ఎగ్జిట్ పోల్స్ నిషేధిస్తూ.. ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. తొలి దశ పోలింగ్ జరిగే ఏప్రిల్ 19వ తేదీ ఉదయం 7 గంటల నుంచి చివరి దశ పోలింగ్ రోజు అయిన జూన్ 1 సాయంత్రం 6.30 గంటల వరకూ ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ, ప్రసారం, ప్రచురణ చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే.. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచి ఎలక్ట్రానిక్ మీడియాలో ఫలితాల గురించి అంచనాలతోపాటు ఇతర ఎలాంటి సర్వేలనూ ప్రసారం చేయొద్దని సీరియస్‌గా ఆదేశాలు జారీ చేసింది.

# బరిలోకి బాలశౌరి

## మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్



మచిలీపట్నం లోక్ సభ అభ్యర్థిని జనసేనాని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీ తరపున వల్లభనేని బాలశౌరి పేరును ఖరారు చేశారు. టీడీపీ, బీజేపీలతో పొత్తులో భాగంగా జనసేన పార్టీ 2 లోక్ సభ స్థానాలు, 21 శాసనసభ స్థానాల్లో పోటీ చేస్తోంది. అవనిగడ్డ, పాలకొండ, విశాఖ సౌత్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. విశాఖ సౌత్ అభ్యర్థిగా వంశీకృష్ణ యాదవ్ పేరు దాదాపు ఖరారు అయినట్టు తెలుస్తోంది. అవనిగడ్డ, పాలకొండ అసెంబ్లీ స్థానాల్లో ఆశావహులు ఎక్కువగా ఉండటంతో... ఆయా స్థానాల అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగుతోంది. సరైన అభ్యర్థుల కోసం సర్వే జరుగుతోందని జనసేన తెలిపింది. సర్వేల్లో సంతృప్తికర ఫలితాలు వచ్చిన తర్వాత అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించింది.

# టీడీపీకి షాక్

## వైసీపీలోకి కళ్యాణదుర్గం ఇన్‌చార్జి



ఎన్నికల వేళ టీడీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. శనివారం కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ ఉమామహేశ్వర నాయుడు వైసీపీలో చేరారు. సీఎం జగన్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఉమామహేశ్వర నాయుడుతో పాటు పలువురు వైసీపీలో చేరారు.

# అప్పుల ఊబిలో భారత్!

- పదేళ్లలో ₹150 లక్షల కోట్ల రుణం
- ఈ సొమ్మంతా ఏం చేశారన్న కాంగ్రెస్ నేత
- మోదీని ప్రశ్నలతో నిలదీసిన ప్రియాంకా గాంధీ
- మళ్లీ ₹ 14 లక్షల కోట్ల రుణం ఏంచేస్తారని మండిపాటు
- ప్రతి ఒక్క భారతీయుడిపై ₹ లక్షన్నర రుణ భారం
- పెద్దలకు దోచిపెట్టి.. సామాన్యులపై అప్పుల భారం
- 67 ఏళ్లలో 55 లక్షల అప్పు ఉంటే.. ఈ పదేండ్లలో ₹205 లక్షల కోట్లకు చేరింది
- ప్రధాని మోదీ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రభుత్వం పదేళ్లలో ₹ 150 లక్షల కోట్ల రుణం తీసుకోవడంపై ప్రశ్నలు సంధించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం ₹ 14 లక్షల కోట్లకు పైగా రుణం తీసుకోబోతోందని ఆర్థిక మంత్రిత్వ శాఖ చెబుతోందని, ఈ రుణంతో ఏం చేయబోతున్నారని ప్రియాంక అడిగారు.

## 67ఏళ్లలో రుణ భారం కేవలం 55 లక్షల కోట్లు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు 67 ఏళ్లలో దేశం మొత్తం అప్పు ₹ 55 లక్షల కోట్లు ఉందన్నారు. గత 10 ఏళ్లలో మోదీ ఒక్కడే దాన్ని ₹ 205 లక్షల కోట్లకు పెంచారని ప్రియాంక మండిపడ్డారు.. ఆ డబ్బు ఎవరి కోసం ఖర్చు చేశారని ప్రశ్నించారు. పెద్ద కోటీశ్వరుల రుణమాఫీకి ఎంత డబ్బులు వెచ్చించారని ఆరోపించారు. పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం దాదాపు ₹ 150 లక్షల కోట్ల రుణం తీసుకుంద న్నారు. దీని ప్రకారం ఇప్పుడు దేశంలోని ప్రతి పౌరుడిపై సగటున ₹ 1.5 లక్షల అప్పు ఉందని ప్రియాంక అన్నారు. అసల ఈ సొమ్మును దేనికోసం వినియోగించారంటూ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రశ్నలు సంధించారు. ప్రస్తుతం నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరిగిపోతుంటే సామాన్య ప్రజానీకానికి ఊరట లభించే బదులు.. బీజేపీ ప్రభుత్వం ప్రజలను మరింత అప్పుల్లోకి తోసే యత్నం చేస్తుందంటూ ప్రియాంకా మండిపడ్డారు.

## • ఎలక్షన్ ఎఫెక్ట్

# ఏపీ డీఎస్సీ పోస్ట్‌పోన్

- నేటి నుంచి జరగాల్సిన పరీక్షలు వాయిదా
- ఎన్నికల సంఘం అనుమతిలో జాప్యం
- నిలిచిపోయిన టెట్ ఫలితాలు
- నిరాశలో నిరుద్యోగులు



ఆంధ్రప్రదేశ్‌లో శనివారం జరగాల్సిన డీఎస్సీ వాయిదా పడింది. ఉపాధ్యాయ నియామక పరీక్ష డీఎస్సీని వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఇవ్వాల్టి నుంచి పరీక్షలు జరగాల్సి ఉండగా, ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలు కమిషన్ నుంచి క్లియరెన్స్ వచ్చాక కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

## ఈసీ అనుమతి ఆలస్యం..

ఫిబ్రవరి 7న, 6100 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం.. ఈ లోపు ఎన్నికలు షెడ్యూల్ రావడంతో డీఎస్సీ నిలిచిపోయింది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన తరువాతే కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని తెలిపింది. ఎన్నికల తరువాత ఒకేసారి టెట్ పరీక్ష ఫలితాలు విడుదల చేసి డీఎస్సీ పరీక్షలు నిర్వహించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఓ వైపు టెట్ పరీక్ష 2024 ఫలితాలు వెల్లడి కావల్సి ఉన్నాయి. మరో వైపు నేటి 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ డీఎస్సీ 2024 పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. మార్చ్ 20 నుంచి పరీక్షా కేంద్రాల వెబ్ ఆప్షన్లు, 25 నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్ జరగాల్సి ఉంది. కానీ ఎన్నికల కమీషన్ అనుమతి కోసం ప్రభుత్వం లేఖ రాయడం, అనుమతి రావడంలో ఆలస్యం జరగడంతో ఇక పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు విద్యా శాఖ తెలిపింది.

## ఎన్నికల తర్వాత?

ఎన్నికల కమిషన్ అనుమతి లభించిన తరువాతే కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని వెల్లడించింది. పరీక్ష కేంద్రాల ఎంపిక కూడా కొత్త షెడ్యూల్ ప్రకారమే జరగనుంది. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు మే 13న జరగనున్నాయి. ఎన్నికల తరువాత డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలంటూ వేయికి పైగా ఫిర్యాదులు వచ్చాయని అన్నింటినీ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికల కమిషన్ నుంచి క్లారిటీ రాకపోవడంతో పరీక్షలు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది ఏపీ విద్యాశాఖ.

# లైన్ మెన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మిత్ర బృందం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:** రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన ట్రాన్స్కో లైన్మెన్ బర్మ రవి కురుమ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఆయన స్నేహితులు ట్రాన్స్కో ఏడి ఏ.సి.హెచ్ శ్రీధర్,వేణు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,సినియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి తదితరులు ఆ కుటుంబ సభ్యుల పరామర్శించి ఓదార్చారు. శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంచి స్నేహితున్ని కోల్పోవడం బాధాకరమైన విషయమని ఆయన అన్నారు.

## భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అని ఎన్.ఎస్. యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ కాంక్షించారు.



కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ టికెట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రకటించిన సందర్భంగా ఆయనని కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు జనగామ చౌరస్తాలో బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



# కులం, మతం లేకుండా అందరికీ లబ్ధి

## నాది లంచాలు లేని పాలన

- వివక్ష లేకుండా అందరికీ నగదు బదిలీ
- గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయిలు నిధులు
- గ్రామ స్వరాజ్యం లక్ష్యంతో పని చేశా
- తుగ్గలి సిద్ధం సభలో జగన్



గతంలో లంచాల పాలన ఉండేదని.. 58 నెలలుగా వివక్ష లేకుండా పాలన కొన సాగుతోందని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఎన్నిల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర శనివారం ఉదయం కర్నూలు జిల్లాలోని తుగ్గలికి చేరుకుంది. అక్కడి ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ 58 నెలల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. తుగ్గలి, రాతన పరిధిలో 10 వేల మంది జనాభా ఉన్నారని. ఈ రెండు గ్రామాల సచివాలయాల పరిధిలో అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నగదు జమ చేశామన్నారు. గతంలో ఏ పథకం కావాలన్నా లంచాలు అడిగే పాలన చూశారని, కానీ, వైఎస్సార్‌సీపీ పాలనలో కులం, మతం, ప్రాంతం చూడకుండా సాయం చేశామన్నారు.

### బటన్ నొక్కడం ద్వారా నేరుగా ఖాతాల్లోకి..

బటన్ నొక్కడం ద్వారా నేరుగా తుగ్గలి, రతన గ్రామాల్లో 95 శాతం ఇళ్లకు లబ్ధి చేకూరిందన్నారు. జగనన్న విద్యాదీవెన ద్వారా రెండు గ్రామాలకు రూ.2 కోట్లకు పైగా నిధులు అందించామని చెప్పారు. ఒక్క తుగ్గలి పరిధిలో వివిధ పథకాల రూపంలో ₹ 29.65 కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. . రాతన గ్రామానికి పథకాల రూపంలో ₹ 26. 59 కోట్లు అందజేశామని, అలాగే మనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించామని జగన్ చెప్పారు.

# కాంగ్రెస్ గూటికి జీహెచ్ఎంసీ మేయర్

## కండువాకప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్

- త్వరలోనే తన తండ్రి కూడా చేరతారన్న విజయలక్ష్మి
- మాజీ ఎమ్మెల్సీ పురాణం సైతం హస్తం నీడలోకి
- క్యూలో ఉన్న సీనియర్ లీడర్ కడియం శ్రీహరి, కావ్య
- రేవంత్‌ని కలిసిన టీడీపీ నాయకురాలు సుహాసిని
- కాంగ్రెస్‌లో చేరవచ్చంటూ ఊహాగానాలు



జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాగా,త్వరలోనే తన తండ్రి కే. కేశవరావు కూడా కాంగ్రెస్ లో చేరతారని విజయలక్ష్మి తెలిపారు.. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఈరోజు కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాస్ మున్షీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పురాణం సతీష్ కాంగ్రెస్ లో చేరడంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కీలక పాత్ర పోషించారు. పురాణం సతీష్ మాట్లాడుతూ.. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ వెంటే ఉన్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం స్తంభించిపోయిందన్నారు. బీఆర్ఎస్ ఇంతకాలం బానిస సంకెళ్లలో కూరుకుపోయిందని ఆరోపించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రిలోనూ 400 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని కొనియాడారు. ఆరు హామీలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కేటీఆర్, హరీష్ రావు తెలంగాణ ప్రజలను పిచ్చివాళ్లని చేశారని విమర్శించారు.

## రేవంత్‌తో నందమూరి సుహాసిని భేటీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దివంగత నందమూరి హరికృష్ణ కూతురు, టీడీపీ నాయకురాలు సుహాసిని కలిశారు. శనివారం ఉదయం రేవంత్ నివాసానికి వెళ్లారు. పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో ఆమె రేవంత్‌తో భేటీ అయ్యారు. లోక్ సభ ఎన్నికల సమయంలో రేవంత్‌ను సుహాసిని కలవడం ఆసక్తికరంగా మారింది. 2018 ఎన్నికల్లో మహాకూటమిలో భాగంగా టీడీపీ తరపున కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి సుహాసిని పోటీ చేశారు. సుహాసిని ప్రస్తుతం తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్ లో చేరబోతున్నారు. కాసేపట్లో కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య రేవంత్ ను కలిసే అవకాశం ఉంది.

# టెన్షన్.. టెన్షన్

- అనంతలో కొనసాగుతున్న ఆందోళనలు
- టీడీపీ నేత ప్రభాకర్ చౌదరి ఇంటి వద్ద ఉద్రిక్తత
- సీటు ఇవ్వాలంటూ పురుగుల మందు తాగిన ఇద్దరు కార్యకర్తలు
- వారి పరిస్థితి విషమం



అనంతపురం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి తెలుగు దేశం పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో ఆయన అనుచరులు ఆందోళనకు దిగారు. వందలాది కార్యకర్తలు, నాయకులు ప్రభాకర్ చౌదరి నివాసానికి చేరుకుని ఆందోళనలు చేపట్టారు. టికెట్ కేటాయించలేదనే తీవ్ర మనస్తాపంతో భార్యా భర్తలు నాగరాజు, మమత పురుగుల మందు తాగారు. వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు పేర్కొన్నారు.

### ఆందోళన ఆపేదిలే..

మరోవైపు రుద్రంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్, సూపర్ సిక్స్ క్యాలెండరు జెండాలను రోడ్డుపై పడేసి నిప్పంటించారు. అలాగే నారా లోకేష్ ఫ్లెక్సీలు, కటౌట్లను ధ్వంసం చేశారు. అనంతపురం ఎమ్మెల్యే టికెట్ ప్రభాకర్ చౌదరి కి కేటాయించేంత వరకు నిరసనలు తెలియచేస్తూనే ఉంటామని పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొంటున్నారు

### పరామర్శ

టిక్కెట్టు కేటాయించక పోవడంతో పురుగుల మందు తాగిన సతీష్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం వైకుంఠం ప్రభాకర్ చౌదరి పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం అందించడానికి వారిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# పీవోలు,ఏపీఓలు ఫార్మ్-12లో సవరణలు చేసుకోవాలి



**పోస్టల్ బ్యాలెట్ పై సమీక్ష సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ పై జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1,2 తేదీలలో పీవోలు,ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.ఎన్నికల విధుల్లో భాగంగా ఫార్మ్-12 ఫార్మ్ ను పీవోలు,ఏపీఓలకు జతచేసి ఇచ్చినందున వాటిని సరి చూసుకుని సవరణలు చేసి ఎపిక్ కార్డును జతచేసి రెండు ఆప్షన్స్ లో ఒకటి ఎంచుకొని మొదటి శిక్షణ కార్యక్రమం రోజున తహసిల్దార్ కు అందించాలని కోరారు.ఈ శిక్షణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారు.అలాగే శిక్షణ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు,ప్రొజెక్టర్లు, తదితర అన్ని సదుపాయాలను సమకూర్చాలని తెలిపారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్,ఏఓ రవీందర్,డీఐఈఓ రాంప్రసాద్,అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు,తహసీల్దార్లు,ఎలక్షన్ సెల్ సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహా శక్తిగా ఎదుగుదాం......



మన మాటే
మన మూలధనం....
ఆనందమే మన ఆస్తి
సంతోషమే మన సంపద....

సంతృప్తియే మన పొదుపు
ఆత్మీయతే మన పెట్టుబడి
అనురాగమే మన వృద్ధి
అనుబంధమే మన అభివృద్ధి

ఆత్మవిశ్వాసమే మన ఆయుధం
సంకల్పమే మన విజయం....
అవగాహనతో మమతలు సమతలు
ఆప్యాయతలు

అనురాగాలు వికసిస్తాయి
భంధాలు అనుబంధాలు ఆర్ధతలు బలం బలగం బలపడతాయి....

సమత
మమత మానవీయతలు పరిమళించే మనసున్న మనుసులుగా నిలుద్దా%శీ
మరిచి పోని మహా శక్తిగా ఎదుగుదాం....

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు(తెలంగాణ ఎకనామిక్ ఫోరమ్,తెలంగాణ ఎడ్యుకేషన్ పోరం,తెలంగాణ వికాస వేదిక) కరీంనగర్
ఫోన్ : 9440245771

## బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక

**దళిత మోర్చా మండల అధ్యక్షుడుగా ఉడుగుల మహేష్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:

బీజేపీ మండల నూతన కార్యవ ర్గాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాలవేణుకుమార్ శుక్రవారం ప్రకటించారు.బీజేపీమండల ప్రధాన కార్యదర్శులుగా అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన దైతల రంజిత్ కుమార్‌గౌడ్,కుర్చపల్లికి చెందిన చల్లా వాసుదేవరెడ్డి,ఉపాధ్యక్షులు ఆకుల రామచంద్రం(భానాజీపేట),దోరగొల్ల రవి (ఇబ్రహింపూర్),రంగు రాజశేఖర్ గౌడ్ (ఖిలాషాపూర్),కార్యదర్శులు కావటి ప్రవీణ్ జాఫర్గూడెం,చెవ్వ రాజు (మేకలగట్టు),పుట్టల అశోక్ (వెల్ది),అధికార ప్రతినిధిగా తోట మహేష్ (రామరాయనిబంగ్లా),యువ మెర్చా అధ్యక్షుడిగా బోల్ల రాజ్ కుమార్,కిసాన్ మోర్చ దుకిరెమహేందర్,ఓబీసీ మోర్చా ముప్పిడి అనిల్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఉడుగుల మహేష్,గిరిజనమోర్చా అధ్యక్షుడిగా ధీరావత్ కిషన్ లను నియమించినట్లు వేణుకుమార్ పేర్కొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొనివారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

మన సాక్షి గొంతుక/తెలంగాణ బ్యూరో


కొత్తగూడెం నియోజకవర్గం టౌన్ స్వర్ణ భారతి విద్యాసంస్థల అధినేత కొత్త రంగారావు గారి భార్య కొత్త సరోజ గారి దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన.మన యువజన నాయకులుడాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ముఖ్య నాయకులు...అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం:- పట్వారి గూడెం సీనియర్ నాయకులు దామేర రాంబాబు గారి భార్య మరణించిన విషయం తెలుసుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మన యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ముఖ్య నాయకులు.

అశ్వరావుపేట నియోజకవర్గం,దమ్మపేట మండలం,నాగుపల్లి.సీనియర్ నాయకులు పొన్నగంటి సూర్యనారాయణ గారు ఇటీవలే మరణించిన విషయం




తెలుసుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మన యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ముఖ్య నాయకులు.

## కలం పట్టుకో కల నెరవేర్చుకో



మన సాక్షి గొంతుక

కలం -ఓనమాలు నేర్పిస్తుంది !
కలం- సంస్కారం నేర్పిస్తుంది!
కలం- భవిష్యత్తునిస్తుంది !
కలం- పట్టభద్రుల్ని చేస్తుంది !
కలం -న్యాయం వైపు నడిపిస్తుంది !
కలం- రాజ్యాధికారం కల్పిస్తుంది !
కలం- రాజకీయాలను శాశిస్తుంది!
కలం -దేశ పురోగతి మారుస్తుంది!
కలం -జీవితాలని మారుస్తుంది!
కలం- కాలాన్ని కాల రాస్తుంది !
కలం- ప్రజా గొంతుకగా కలకాలం శాశ్వతంగా
నిలుస్తుంది!!

ఎలగని మహేష్ గౌడ్

## నవ వధువులకు పుస్తే మెట్టెలు అందజేత

**పుస్తె మెట్టెలు అందజేసిన మర్కుక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్**



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 30

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ పాములపర్తి గ్రామనికి చెందిన మునిగడప పోచయ్య కలమ్మ దంపతుల కవల కూతుళ్ళు కల్పన మరియు కళ్యాణి వివాహానికి పుస్తే మట్టెలు అందజేసి వారిని ఆశీర్వాదించడం జరిగింది.ఈ సందర్భంగా కలమ్మ పోచయ్య దంపతులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మర్కుక్ మండల్ బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, భూత్ అధ్యక్షులు కార్యకర్తలు కె.రాజు,ఎల్ సురేష్, స్వామి గౌడ్,శర్ధని మహేష్, ఎ.స్వామి,బి.స్వామి ఆర్. మహేష్ బి.శ్రీనివాస్,మంద స్వామి,సాయి గౌడ్,ఎ. హరికృష్ణ,యం.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ గా గోమాస శ్రీనివాస్ నీ గెలిపించాలి




మన సాక్షి గొంతుక మార్చి30/చెన్నూర్

చెన్నూర్ పట్టణం లోని కొత్త బస్టాండ్ ఏరియాలో భారతీయ జనత పార్టీ ఎన్నికల ప్రచారాన్ని శనివారం ఉదయం ప్రారభించింది ఈ సారి 400 ఎంపీ సీట్లు తో నరేంద్ర మోడీ నీ ప్రధానమంత్రి గా పెద్దపల్లి ఎంపీ గా బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ నూ భారిమెజార్టీతో గెల్పించాలని కోరారు ఈ కార్యక్రమం లో వెంకటేశ్వర్ గౌడ్, రాపర్తి వెంకన్న, కొండపాక చారి, వంశీ సంజయ్, లక్ష్మి నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్ సంజయ్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు పుస్తె మెట్టెలు అందజేత

**పుస్తె మెట్టెలు అందిచిన ఎంపీపీ పాండు గౌడ్ సిద్ధిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్**

సంఘం ఉప అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ కల్పనకు పుస్తె మెట్టెలు అందిచగా ఎంపీపీ పాండు గౌడ్ కళ్యాణి కి అందిచడం జరిగింది.ఈ సందర్భంగా కలమ్మ పోచయ్య దంపతులు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు చెక్కల నర్సింలు మొద్దు రవి మల్లేష్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 30

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మునిగడప కలమ్మ పోచయ్య దంపతుల కవల పిల్లలకు పుస్తె మెట్టెలు అందిచిన మార్కుక్ మండల్ ఎంపీపీ పాండు గౌడ్ సిద్దిపేట జిల్లా ముదిరాజ్



## గడ్డం సమ్మయ్య కు పద్మశ్రీ రావడం పట్ల ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (మార్చి 30):

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిందుల హంస,ప్రముఖ చిందు యక్షగాన కళాకారులు గడ్డం సమ్మయ్య కు పద్మశ్రీ రావడం పట్ల జనగామ ఎరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో రామాయణం,మహాభారతం లాంటి ప్రదర్శనలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన అవార్డు పద్మశ్రీ రావడం ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య జనగామ ఏరియా హాస్పిటల్ లో రోగులను,సన్నిహితులను కలిసి ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని రోగులకు పండ్లు అందజేశారు.హాస్పిటల్ సూపరిండెంట్ అనురాధ,డాక్టర్స్,స్టాఫ్ నర్సెస్ రోగులను ట్రీట్ చేసే విధానం,పరిశుభ్రత చాలా బాగుందని,ప్రైవేట్ హాస్పిటల్ లో వేలకు వేలకు ఖర్చుపెట్టి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని,జనగామ ఏరియా హాస్పిటల్ లో సరైన వసతులు అందుబాటులో ఉన్నాయని,ఈ సేవలను వినియోగించు కోవాలని సమ్మయ్య కోరారు.

## పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం అందజేత



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 30

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గల మునిగడుప కలమ్మ మరియు చిన్న పోచయ్య గార్ల కవల ఆడబిడ్డల పెళ్లికి తిర్మలన్న యువసేన అధ్వర్యంలో 10,000/-రూ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విలేజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ నర్సింలు, విలేజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్రాంతి కుమార్, విలేజ్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. బాలకృష్ణ,వర్డ్ మెంబెర్స్ నాగరాజు,చెక్కలి మల్లేష్,రాజయ్యా,దేగల స్వామి,ములుగు పరశు రాము ఉలే కుమార్,కొండని ప్రశాంత్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.





## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే తూకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలుతదితర మౌలిక వసతులను కల్పించాలని పేర్కొన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఏఓ వినోద్ కుమార్, డీసిఓ రాజేందర్ రెడ్డి, డీటీ సిఎస్ శ్రీనివాస్, దేవా, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపిడిఓ రఘురామకృష్ణ, నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు

## జగదేవపూర్ చెక్ పోస్ట్ వద్ద 80 వేల రూపాయలు సీజ్



**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 30**

జగదేవపూర్ చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న 80 వేల రూపాయలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా చెక పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 29-03-2024 రాత్రి 7:45 గంటల సమయమున అమర్ రామ్ తండ్రి పునారామ్ తన యొక్క వాహనంలో ఎలాంటి పేపర్లు లేకుండా 80 వేల రూపాయలు తీసుకొని వెళ్లుచుండగా పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు 50 వేలకు మించి ఎవరు కూడా తీసుకొని వెళ్లవద్దని సూచించారు. ఎక్కువ తీసుకొని వెళ్ళినచో తప్పకుండా దానికి సంబంధించిన పత్రాలు వెంబడి ఉంచుకోవాలని సూచించారు. లేకుంటే డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. డబ్బులను కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరుగుతుందన్నారు. సదరు బాధితుడు అక్కడికి వెళ్లి అధికారులకు డబ్బులకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు చూపించి రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం





## తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించిన వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్

**మన సాక్షి గొంతుక మార్చ్ 30 కీసర మండలం:**

బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులో మినిస్టర్ కోటర్స్ లో వారి నివాసంలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర కోశాధికారి గండికోట కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. తదనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించి ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడంపై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యే మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు. పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది మరియు అనేక మర్లు కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముట్టడి చేసినారు అయినా ఫలితం లేకుండా పోయింధి. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మరియు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు, రాష్ట్ర ప్రధాన ఎత్తరి గణేష్, రాష్ట్ర కోశాధికారి గండికోట కుమార్, రాష్ట్ర కార్యదర్శి ముద్దంగుల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రతీ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలి



**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 30**

గజ్వేల్ మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంపు లో భాగంగా మూడవ రోజు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి విజయ భాస్కర్ రెడ్డి వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలోని ఉన్న చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే విద్యార్థులు ఈ పచ్చని చెట్ల మధ్యలో విద్యను నేర్చుకోవడమే కాకుండా ప్రకృతి పురోగతికి కూడా విద్యార్థులు సహకరించాలి తద్వారా ప్రతి గ్రామంలో కూడా ప్రకృతి బాగుంటుందని ఈ ప్రకృతి యే ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ఇస్తుందని "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదం కూడా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు నేర్చుకోవాలి అని,"విద్య ఎంత ముఖ్యమో అలాగే విద్యార్థులకు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం"అనే హితవును పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గ్రూప్-1,2,3,4,ఎస్ఎస్,ఎస్.సి, ఆర్ఆర్ బి,ఎస్ ఐ కానిస్టేబుల్ తదితర కేంద్ర రాష్ట్ర స్థాయి ఉద్యోగాల కోసం టిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని

జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి దయానంద రాణి తెలిపారు. ఏప్రిల్ 10 వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ కో-ఎడ్యుకేషన్, ధర్మకంచ, జనగామ నందు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు డిగ్రీలో వచ్చినమార్కులు, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదో తరగతి, డిగ్రీ, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లకు రావాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 9848503644,7093597488 నంబరు లలో సంప్రదించాలన్నారు.

# స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం





**మన సాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి**

చర్ల మండలంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలలకు సంబంధించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని. చర్ల మండల జర్నలిస్టులతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని గుర్తుచేసుకున్నారు. అందరి సహకారంతోఎమ్మెల్యే హోదా దక్కించుకున్న చుకున్నప్పటికీ చర్ల మండల జర్నలిస్టుల సహాయ, సహకారాలు మరువలేనివని అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును స్వేచ్ఛ క్లబ్ జర్నలిస్టులంతా ఘనంగా సత్కరించారు. తెల్లం అనంతరం కమిటీకిఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంజేయు జిల్లా అధ్యక్షులు. ఎస్ రామలింగేశ్వర రావు. ఉపాధ్యక్షులు నరేష్. స్వేచ్ఛనూతన కమిటీ సభ్యులు. నమస్తే తెలంగాణ లక్ష్మీనారాయణ. చార్మినార్ ప్రవీణ్. ప్రజా గొంతుక సుదర్శన చారి. షణ్ముఖ వెలుగు రమణ. కానుక సతీష్. ప్రజా క్రాంతి అశోక్. అక్షర విజేత నాగేశ్వరరావు. నిర్భయ వార్త సత్యనారాయణ. బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్. తడికల శివకుమార్. తదితర పాత్రికేయ మిత్రులు రాజకీయ నాయకులు. పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేటబువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ప్రకటించిన సందర్భంలో బచ్చన్నపేట మండల యువ నాయకులు నల్ల అశోక్ కుమార్, గంగరబోయిన మహేందర్, బంధారం క్రాంతి కుమార్, కర్రె నరేష్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ భువనగిరి నియోజకవర్గం లోక్ సభ స్థానం ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం గంగరబోయిన మహేందర్ కోడలు వివాహానికి లోక్సభ పార్లమెంట్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డికివివాహ పత్రిక అందించి వివాహానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించగలరని ఆహ్వానించారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలంటూ అడిగితే కేసులు పెడతారా ?





## – సిబ్బంది చేత బయటికి గెంటుతారా?
## – ప్రభుత్వ భూములు , నీటి కాలువలు ,కుంటలు కబ్జాకు గురవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదంటూ
## – మాకొద్దు ఇలాంటి అధికారులు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

ప్రభుత్వ భూములను కాపాడాలంటూ అడిగితే కేసులు పెడతారా ? సిబ్బంది చేత బయటికి గెంటుతారా? ప్రభుత్వ భూములు , నీటి కాలువలు ,కుంటలు కబ్జాకు గురవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదంటూ అడిగిన వారిపై కేసు పెడతానంటూ శంషాబాద్ తాసిల్దార్ బెదిరించడం తో పాటు తన సిబ్బంది డిప్యూటీ తహసిల్దార్, ఆర్ ఐ లతో మీడియా ప్రతినిధులను సైతం లెక్కచేయకుండా బయటకు పంపించండి అంటూ శంషాబాద్ తహసిల్దార్ ఆదేశించడం కార్యాలయంలో శనివారం ఉదయం తీవ్ర కలకలం రేగింది. దీంతో మాకొద్దు ఇలాంటి అధికారులు అంటూ చౌదరి గూడ గ్రామస్తులు ఆందోళన చెందుతూ కార్యాలయం బయటికి వచ్చారు. ఎన్నికల కోడ్ ఉంటే సమస్యలు చెప్పడానికి ప్రభుత్వ కార్యాలయాలకు రాకుంటే ఎక్కడికి పోవాలంటూ వారు ప్రశ్నించారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామ పరిధిలో ఫిరంగి నాల విస్తరించి ఉంది .ఈ నాలను ఓ భారీ నిర్మాణ సంస్థ దాదాపు రెండు కిలోమీటర్ల వరకు భారీ గుంత తవ్వడంతోపాటు అందులో ఉన్న చెక్ డాంలను సైతం రాత్రికి రా త్రే కూల్చివేసి తవ్వకాలు ప్రారంభించారు .విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన సదురు అక్రమ దారుడు పనులను నిలుపుదల చేయలేదు. దీంతో గ్రామస్తులు శనివారం ఉదయం శంషాబాద్ తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడానికి కార్యాలయానికి వచ్చారు. గత కొద్దిరోజులుగా మా గ్రామంలోని ఫిరంగినాల కబ్జాయితున్నట్లు సమాచారం ఇవ్వడంతో పాటు అనేక దినపత్రికలలో వార్తలు వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ అడిగారు. ప్రజల సమస్యలను నెరవేర్చవలసిన తాసిల్దార్ అది మర్చిపోయి ఎన్నికల నిబంధన ఉన్న సమయంలో నా అనుమతి లేకుండా నా కార్యాలయానికి ఎలా వస్తారు .మీ పై కేసు నమోదు చేయిస్తానంటూ బెదిరించారు. దీంతో అవక్కైనా గ్రామస్తులు సమస్యను పట్టించుకోమంటే కబ్జాదాలను వదిలేసి మాపై కేసు పెడతానంటూ బెదిరించడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు . ఇలాంటి అధికారులు మాకొద్దు అంటూ వీరి వల్ల శంషాబాద్ లోని ప్రభుత్వ భూములకు ,కుంటలకు భద్రత ఉండదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను జల వనరులను కాపాడాలంటూ విన్నవించారు లేనియెడల త్వరలోనే క్షేత్రస్థాయిలో ఉండవలసిన కుంటలు నాళాలు కాగితాలలో చూడవలసిన దౌర్భాగ్య పరిస్థితి వస్తుందని అన్నారు

## జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం

### నిర్వహించిన పవిత్ర పుష్కర పురస్కారాలు – 2024
### పాల్గొన్న తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి కేశంపేట జడ్పీటీసీ





మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

రవీంద్రభారతి హైదరాబాద్ లో శనివారం జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన పవిత్ర పుష్కర పురస్కారాలు – 2024 కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్పర్సన్ కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళా పురస్కార గ్రహీతలకు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరిగింది

## రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు ముగింపు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేటమండలంలోని బండనాగరంలో శాలివాహన కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు ముగిశాయి.ఆలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు కుటుంబ సభ్యుల కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో బండనగరం గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు,కార్యక్ర మంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంటిమామిడి చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

### నగదు మొత్తం స్వాధీనం




మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 30

వంటిమామిడి చెక్ పోస్ట్ వద్ద ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న 1,75,000 వేల రూపాయలను సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.చింతల రామచంద్రం హైదరాబాదు నుండి కరీంనగర్ కారులో వెళ్తుండగా తన యొక్క వాహనంలో ఎలాంటి పేపర్లు లేకుండా 1,75,000/-వేల రూపాయలు తీసుకొని వెళ్లుచుండగా పట్టుకొని సీజ్ చేయడం జరిగింది.

## శ్రీధర్ బాబు నియామకంపై హర్షం...

### – గుండేటి ఐలయ్య యాదవ్



మన సాక్షి గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుని నేషనల్ మేనిఫెస్టో కమిటీ చైర్మెన్గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ సీట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న లోకసభ ఎన్నికల్లో శ్రీధర్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ సీట్లు కాంగ్రెస్ గెలవబోతుందని భీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేంద్ర కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, ఐదు న్యాయాలతో సంక్షేమ పథకాలు అందించబోతుందని అన్నారు శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు , వివేక్ వెంకట స్వామి , మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , వినోద్ , ప్రేమ్ సాగర్ రెడ్డి నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగర వేసి గడ్డం వంశీ కృష్ణ ని గెలిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సదశివ్ , గాజుల శివ శంకర్, గుండెటి శంకర్,తుంగని అశోక్, అసరి వెంకటేష్, పేరం కొమురయ్య, లక్కం సారయ్య, అసరి మహేందర్, గుండెటి మల్లేష్, కర్ర లక్సమారెడ్డి, గోపు కోమల్ రెడ్డి, గాజుల సదయ్య,గంట శ్రీనివాస్ గుండెటి కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/దేవరుప్పుల/జనగామ:

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి,దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మాదాపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.మన ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.గత పదేళ్లుగా పార్టీలో కష్ట పడినా కూడా బీఆర్ఎస్ లో సముచిత స్థానం దక్కలేదు అని పార్టీ మారిన వారన్నారు.పార్టీ మారిన వారిలో మాజీ వార్డు సభ్యులు వర్రె కొమురయ్య,గుర్రం యాకయ్య,బూత్ కన్వీనర్ పందేనబోయిన పెద్ద మల్లేష్, ప్రైమరీ స్కూల్ చైర్మన్ నందన బోయిన గణేష్,మారోజు బ్రహ్మాచారి, సాంబయ్య,బుచ్చిరాములు,సుంకరి సోమయ్య,కౌడగాని రాజాలు,యాదవ సంఘం ఉపాధ్యక్షులు వర్రే కొమురయ్య,వర్రే అశోక్,చిలుకాని మహేష్,చిలుకాని శోభన్,జట్టి సుధాకర్,పేరపు వెంకటస్వామి,బందేల యాదగిరి,పందెన బోయిన శ్రీను,మడికొండ మహేందర్,బెజగం మల్లయ్య,బెజగం కుమార్,సోమ కొండయ్య,గుర్రం రాములు, సాయిలు,విక్రమ్,వెంకటయ్య, కందుకూరి చిన్న ఎల్లయ్య,గుర్రం ప్రవీణ్,కందుకూరి యాకన్న, ఐలమ్మ,గుర్రం లక్ష్మి,కందుకూరి లక్ష్మి,శోభ,పలువరు మహిళా నాయకురాల్లు చేరారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీమంతుడు శ్రీనివాస్ చారి,సీనియర్ నాయకులు కౌడగాని రాం చందర్,చిలుకాని అనిల్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొటిక ఐలమల్లు,చిలుకాని యక్నన,ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం కొమురయ్య,బీసీ సెల్ అధ్యక్షులు ఏనుగుతల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయండి...

### – జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్




మన సాక్షి గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి పట్టణంలో విలేఖల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రములో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం రోజున తెలంగాణ పున నిర్మాణం ఉద్యమకారుల కర్తవ్యం అని కార్యక్రమం పై సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని కావున జిల్లాలోని ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రి దుద్దిల్ల సుధీర్ బాబు. పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాలు ఇంటి స్థలం మరియు గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం కార్యదర్శి కళాధర్ రెడ్డి పెద్దపెల్లి జిల్లా పార్లమెంటు కన్వీనర్ బత్తుల శంకర్ ఉద్యమ కారులు ప్రతాప్ రెడ్డి నాగుల కృష్ణ రాజేశ్వరరావు రవీందర్ రెడ్డి కందుల సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘీభావం తెలియజెసిన ఓదెల బిఆర్ఎస్ నాయకులు..




మన సాక్షి గొంతుక ఓదెల :

పెద్దపల్లి లో 36 గంటల రైతు నిరసన దీక్షలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,మాజీ ప్రభుత్వ విప్ సుమన్ కు,మాజీ శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, జెడ్పీ ఛైర్మెన్ పుట్ట మధు,కొరుకంటి చందర్ లకు పుల దండ వేసి సంఘీభావం తెలియజెసిన బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్.గుండేటి మధు, సతీష్,నిశాంత్,సురేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# టిల్లు స్క్వేర్.. వందకోట్లు గ్యారంటీ!

2022లో విడుదలై విజయం సాధించిన డిజే టిల్లు చిన్నసినిమాలకు స్ఫూర్తిగా నిలిచిం ది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా 'టిల్లు స్క్వేర్' వచ్చింది.. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అను పమ పరమేశ్వరన్ జంటగా నటించారు. మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. భారీ అంచనాల తో టిల్లు స్క్వేర్ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తూ మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. వసూళ్ల దిశగా దూసుకుపోతోంది. ఈ విజయానందంలో చిత్ర బృందం తమ సంతోషాన్ని ప్రేక్షకులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ నన్ను నమ్మి, ఇలాంటి సబ్జెక్టుని నమ్మి, మం చి బడ్జెట్ తో డీజీ టిల్లు చిత్రాన్ని నిర్మాతకు కృతజ్ఞతలు. టిల్లు స్క్వేర్ కి థియేటర్లలో మంచి స్పందన లభిస్తుండటం ఆనందం కలిగిస్తోంది అన్నారు. కథానాయిక అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. ఈ సినిమా ప్రయాణాన్ని నేను ఎప్పటికీ మరిచిపోలేను. ఈ చిత్రం చేసే సమయంలో ప్రతి క్షణం ఎంజాయ్ చేశాను. అన్నారు. దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ.. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రేక్షకులు ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. ఈ సినిమా వంద కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందనే నమ్మకం ఉంది. సినిమాకి మంచి టాక్ వస్తోంది. వేసవి సెలవులు ఉండటంతో ఈ సినిమా వంద కోట్లు వసూలు చేస్తుంద నేని నమ్ముతున్నాను. అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ శంకర్, రవి ఆంథోనీ, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

# వెన్నెల్లో.. అందాల బొమ్మ




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ హన్సికా మోత్వానీ లేటెస్ట్ లుక్ తో ఫిదా చేసింది. ఈ సందర్భంగా ఆమె ఫొటోలపై హీరో రానా ఇలా స్పందించారు. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ హన్సికా మోత్వానీ తెలుగు ఆడియెన్స్ లో ఎంత మంచి క్రేజ్ దక్కించుకుందో మనకు తెలిసిందే. ముఖ్యంగా సౌత్ లో ఈ ముద్దుగుమ్మకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 16 ఏళ్ల వయస్సులోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారింది. తన నటనతో ఆడియెన్స్ ను ఆకట్టుకుంటోంది. చిన్న వయస్సులోనే స్టార్ హీరోలకు జోడీగా నటించి మెప్పించింది. ప్రభాస్, ఎన్టీఆర్, అల్లు అర్జున్, నితిన్ వంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిన విషయం తెలిసిందే. తెలుగు ఈ ముద్దుగుమ్మ గుర్తుండిపోయే సినిమాలు చేసి స్పెషల్ ఇమేజ్ ను సొంతం చేసుకుంది. ఇక ప్రస్తుతం ఇండస్ట్రీలో సెకండ్ ఇన్నింగ్స్ ను కొనసాగిస్తోంది. రెండో దశలోనూ ఈమె వరుస చిత్రాలతో అలరిస్తోంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో వెండితెరపై సందడి చేస్తోంది. విభిన్న కథలతో ఆకట్టుకుంటోంది. మరోవైపు సోషల్ మీడియాలోనూ హన్సికా యాక్టివ్ గా కనిపిస్తోంది. వరుసగా స్టన్నింగ్ ఫొటో షూట్లతో నెట్టింట దర్శనమిస్తోంది. తాజాగా స్కై బ్లూ చీరలో మెరిసింది. బ్యూటీఫుల్ లుక్ తో కట్టిపడేసింది. యాపిల్ బ్యూటీ స్టన్నింగ్ లుక్ కు నెటిజన్లు, ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. మరోవైపు టాలీవుడ్ స్టార్ హీరో రానా దగ్గుబాటి కూడా స్పందించారు. ఆమె ఫొటోషూట్ ను, లేటెస్ట్ లుక్ కు ఫిదా అవుతూ లైక్ చేశారు. మరోవైపు నెటిజన్లు కూడా లక్షల్లో లైక్ లు కొడుతూనే ఉన్నారు.




# ఆండ్రీయా మూవీకి షాక్

తాను హారర్, హింసాత్మక సినిమాలు చూడను కానీ, నటిస్తానని అంటోంది ఆండ్రియా జెరోమియా. ఇప్పుడు ఆండ్రియా నటించిన హారర్ థ్రిల్లర్ విడుదలకు రావాల్సి ఉండగా ఊహించని ట్విస్టు ఎదురైంది. వివరాల్లోకి వెలితే నటి, గాయని కం డబ్బింగ్ ఆర్టిస్ట్ ఆండ్రియా జెరెమియా నటించిన 'కా ది ఫారెస్ట్' అడ్వెంచర్ థ్రిల్లర్ విడుదలకు సిద్ధమవుతోంది. దీనికి నాంజిల్ దర్శకత్వం వహించారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సినిమాలలో ఇది ఒకటి. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే కోర్టు నిన్న సినిమా విడుదలను నిలుపుదల చేస్తూ వాయిదా వేసింది. 'కా ది ఫారెస్ట్' అనేది శలోమ్ స్టూడియోస్ శశికళ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. అయితే ఈ సినిమా విడుదలపై నిషేధం విధించాలంటూ ఎయిట్ ఎంటర్ టైన్ మెంట్ కంపెనీ యజమాని జయకుమార్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో విడుదలకు సంబంధించి న్యాయపరమైన చిక్కుల్లో పడింది. చిత్ర నిర్మాత తీసుకున్న అప్పు విషయంలో స్టూడియోల మధ్య వివాదం జరగడంతో మూవీ విడుదల నిలిచింది. . షాలోమ్ స్టూడియోస్‌కు చెందిన జాన్ మాక్స్ ఎయిట్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ నుంచి 20 లక్షల రుణం తీసుకున్నారని, 90 రోజుల్లో వడ్డీతో సహా తిరిగి ఇస్తానని హామీ ఇచ్చారని పిటిషన్ లో పేర్కొన్నారు. అప్పు చెల్లించకుండా సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించడంతో జయకుమార్ ఈ వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ సినిమా పూర్తి కాపీరైట్లను కూడా కోరుతున్నారు.



# అగ్గి.. రాజేస్తోంది




కన్నడ సంచలనం అక్షర గౌడ సెగలు పుట్టించే భంగిల గురించి వర్ణించాల్సిన పనిలేదు. గ్లామర్ ఫీల్డ్ లోకి వస్తూనే ఓ అజెండాతో ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఛాన్సులకంటే ముందు యువతని పక్కా ప్లాన్ తో చేసింది. తనదైన హాట్ అప్పిరియన్స్ తో కుర్రాళ్ల హృదయాల్లో క్రేజీ భామగా వెలిగిపోయింది. అనతి కాలంటో ఇన్ స్టా ఫాలోయింగ్ నెంబరు పెంచుకుంది. అప్పటి నుంచి సొసగరి దూకుడు గురించి వివరించాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు బోల్డ్ గా ఆవిష్కరించుకుంటూ ముందుకు సాగిపోయింది. కెరీర్ ప్రారంభించింది దశాబ్దం దాటినా.. సినిమా ఛాన్సులు అప్పుడప్పుడు వచ్చినా? ఇంకా పోటీలో ఉంది? అంటే కారణం తనలో ఆ లాజిక్ అని అంతా గుర్తించాల్సి సుమీ. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలో స్కిన్ టైట్ ఔట్ ఫిట్ లో అగ్గిరాజేసే అందాల దాడి షురూ చేసింది. బ్లాక్ కలర్ ఔట్ ఫిట్ లో అమ్మడు క్యామ్ కి ఇచ్చిన భంగిమలు పరిశీలిస్తే మతిపోవడం ఖాయమే. కిల్లర్ లుక్..ఆపై స్కిన్ షోతో సెగలు పుట్టిస్తుంది. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

## విలన్ డానియల్ బాలాజీ

# కన్నుమూత

టక్ జగదీష్ లో విలన్ గా నటించిన కోలీవుడ్ నటుడు డానియల్ బాలాజీ కన్నుమూశారు.. అతడి వయస్సు 48 సంవత్సరాలు.. అ వెంకటేష్ ఘర్షణ, రామ్ చరణ్ చిరుత, నాని టక్ జగదీశ్ సినిమాలలో ప్రధాన పాత్రలో నటించి నటుడిగా మంచి గుర్తింపు అందుకున్న బాలాజీ గుండెపోటుతో మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం ఆయనకి గుండెపోటు రావడంతో హాస్పిటల్ లో చేరి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి చనిపోయారు.. గతంలోనే ఆయన కొన్నిసార్లు అనారోగ్యానికి గురయ్యారు. మళ్ళీ సెంటనే కోలుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇప్పుడు హఠాత్తుగా చనిపోవడం అందరిని షాక్ కు గురి చేసింది. నటుడిగా భిన్నమైన పాత్రలతో సౌత్ ఇండియన్ ఆడియన్స్ కి డానియల్ బాలాజీ చేరువ అయ్యారు. డానియల్ బాలాజీ ఏప్రిల్ మాదతిల్ సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇచ్చారు. కాక్కా కాక్కా మూవీలో సూర్య టీమ్ లో ఒకడిగా కనిపించిన డానియల్ బాలాజీ తరువాత కమల్ హాసన్ రాఘవన్ చిత్రంలో సైకో విలన్ గా నటించి మెప్పించాడు. తెలుగులోలోకి ఎన్టీఆర్ సాంబ సినిమాతో ఎంట్రీ ఇచ్చాడు. తరువాత ఘర్షణ, చిరుత, సాహసం శ్వాసగా సాగిపో టక్ జగదీశ్ చిత్రాలలో నటించాడు. చివరిగా గత ఏడాది తమిళంలో అరియాన్ సినిమాలో బాలాజీ నటించాడు.

